# ఇండియన్ పాలిటీ

## రాజ్యాంగ సవరణ ప్రక్రియ

1. భారత రాజ్యాంగంలోని 368వ నిబంధన సూచించిన రాజ్యాంగ సవరణ పద్ధతులు ఏవి?

1) సాధారణ మెజారిటీ

2) ప్రత్యేక మెజారిటీ

3) ప్రత్యేక మెజారిటీ, కనీసం సగం రాష్ట్రాల ఆమోదం

ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి సి) 1, 3 సరైనవి డి) 1, 2, 3 సరైనవి

2. రాజ్యాంగంలోని ఏదైనా ఒక అంశాన్ని లేదా నిబంధనను ఏ పద్ధతిలో సవరించాలో రాజ్యాంగంలో స్పష్టం చేయనప్పుడు, సాధారణంగా కింది ఏ పద్ధతిలో సవరిస్తారు?

ఎ) సాధారణ మెజారిటీతో సవరించడం

బి) ప్రత్యేక మెజారిటీతో సవరించడం

సి) ప్రత్యేక మెజారిటీతోపాటు కనీసం సగం రాష్ట్రాల ఆమోదం

డి) ఏ పద్ధతిలో సవరించాలో లోక్‌సభ స్పీకర్ నిర్ణయిస్తారు

3. రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్‌లో మొదట ఏ సభలో ప్రవేశపెట్టాల్సి ఉంటుంది?

ఎ) లోక్‌సభ బి) రాజ్యసభ

సి) లోక్‌సభ లేదా రాజ్యసభ డి) ఉభయసభల సంయుక్త సమావేశం

4. రాజ్యాంగంలోని కింది ఏ అంశాల సవరణకు పార్లమెంట్‌లో ప్రత్యేక మెజారిటీతోపాటు కనీసం సగం రాష్ట్రాల విధానసభల ఆమోదం అవసరం?

1) రాష్ట్రపతి ఎన్నిక

2) సుప్రీంకోర్టు, హైకోర్టుల అధికారాలు

3) పార్లమెంట్‌లో రాష్ట్రాల ప్రాతినిధ్యం

4) కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా

ఎ) 1, 2, 4 సరైనవి బి) 1, 2, 3 సరైనవి

సి) 1, 2, 3, 4 సరైనవి డి) 1, 3 సరైనవి

5. రాజ్యాంగంలోని 368వ నిబంధనను ఏ విధానం ద్వారా సవరిస్తారు?

ఎ) పార్లమెంట్‌లో సాధారణ మెజారిటీ

బి) ప్రత్యేక మెజారిటీ (2/3వ వంతు)

సి) ప్రత్యేక మెజారిటీతోపాటు కనీసం సగం రాష్ట్రాల శాసనసభల ఆమోదం

డి) దీన్ని సవరించే అధికారం పార్లమెంటుకు లేదు

6. భారత రాజ్యాంగ పరిషత్‌లో రాజ్యాంగ సవరణకు రెఫరెండం లేదా ప్రజాభిప్రాయ సేకరణను ప్రతిపాదించిన రాజ్యాంగ పరిషత్ సభ్యుడు ఎవరు?

ఎ) కె.టి. షా బి) టి.టి. కృష్ణమాచారి

సి) కె.ఎం. మున్షీ డి) అల్లాడి కృష్ణస్వామి అయ్యంగార్



www.eenadupratibha.net

**7.** భారత రాజ్యాంగ పరిషత్‌లో భారతదేశానికి దృఢ రాజ్యాంగం ఉండాలని వాదించనివారు?

ఎ) కె.ఎం. మున్షీ బి) జవహర్‌లాల్ నెహ్రూ

సి) కె.టి. షా డి) అల్లాడి కృష్ణస్వామి అయ్యంగార్

**8.** రాజ్యాంగ సవరణ బిల్లులకు సంబంధించి రాష్ట్రపతికి ఉన్న అధికారాల్లో సరైంది ఏది?

ఎ) తిరస్కరించగలరు బి) తిరస్కరించలేరు

సి) 6 నెలల్లోపు ఆమోదించాలి డి) పునఃపరిశీలనకు పంపడం

**9.** రాజ్యాంగ సవరణ చట్టాలపై కింది ఏ న్యాయస్థానంలో కేసు వేయవచ్చు?

ఎ) ఏ న్యాయస్థానంలోనూ కేసు వేయలేరు

బి) సుప్రీంకోర్టు

సి) హైకోర్టు

డి) సుప్రీంకోర్టు, హైకోర్టు

**10.** మొదటి రాజ్యాంగ సవరణ చట్టం – 1951 కింది ఏ అంశాలకు సంబంధించింది?

1) చట్టం ముందు అందరూ సమానులే 2) వాక్ స్వాతంత్ర్యం

3) ప్రైవేటు ఆస్తి హక్కు 4) IXవ షెడ్యూల్

ఎ) 4 మాత్రమే సరైంది బి) 3, 4 మాత్రమే సరైనవి

సి) 2, 3, 4 సరైనవి డి) 1, 2, 3, 4 సరైనవి

**11.** రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణను ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేశారు?

ఎ) 7వ బి) 8వ సి) 5వ డి) 6వ

**12.** పార్ట్ – ఎ, పార్ట్ – బి, పార్ట్ – సి రాష్ట్రాలను రద్దుచేసిన రాజ్యాంగ సవరణ చట్టం ఏది?

ఎ) 8వ బి) 7వ సి) 11వ డి) 10వ

**13.** కిందివాటిలో VIIIవ షెడ్యూల్‌లో భాష(ల)ను చేర్చడంతో సంబంధంలేని రాజ్యాంగ సవరణ చట్టం ఏది?

ఎ) 21వ బి) 31వ సి) 71వ డి) 92వ

**14.** రాజ్యాంగంలోని 'రాజ్ ప్రముఖ్' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా తొలగించారు?

ఎ) 5వ బి) 6వ సి) 8వ డి) 7వ

**15.** రాజ్యాంగంలో రాజ్యం లేదా ప్రభుత్వ నియంతృత్వానికి వ్యతిరేకంగా వ్యక్తి హక్కులకు రక్షణ కల్పించేవి ఏవి?

ఎ) ప్రాథమిక విధులు బి) ప్రాథమిక హక్కులు

సి) ఆదేశ సూత్రాలు డి) ఎ, సి సరైనవి

**16.** భారత రాజ్యాంగంలోని 368వ నిబంధనను ఎన్నిసార్లు సవరించారు?

ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

**17.** భారత రాజ్యాంగ సవరణ పద్ధతి 'దృఢ, అదృఢ లక్షణాల మధ్య సమతౌల్యాన్ని సాధించింది. సవరణ పద్ధతిలో వైవిధ్యం ఉంది. ఇది చాలా అరుదు, వివేకవంతమైంది' అని వ్యాఖ్యానించింది ఎవరు?

ఎ) కె.సి. వేర్ బి) డా. బి.ఆర్. అంబేడ్కర్

సి) గ్లాడ్‌స్టోన్ డి) ఐవర్ జెన్నింగ్స్

**18.** భారత రాజ్యాంగంలోని 22 భాగాల్లో కిందివాటిలో ఏ భాగాన్ని తొలగించారు?

ఎ) VIవ భాగం | బి) XIIIవ భాగం

సి) XVIIవ భాగం | డి) VIIవ భాగం

**19.** రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టే అధికారం ఎవరికి ఉంది?

1) మంత్రిమండలి | 2) పార్లమెంటు సభ్యులు

3) అధికారపక్ష సభ్యులు | 4) ప్రతిపక్ష సభ్యులు

ఎ) 1 మాత్రమే సరైంది | బి) 1, 3 సరైనవి

సి) 2, 4 సరైనవి | డి) 1, 2, 3, 4 సరైనవి

**20.** గోవా, డయ్యూ డామన్‌లను కేంద్రపాలిత ప్రాంతాల జాబితాలో చేర్చడానికి ఏ రాజ్యాంగ సవరణ చట్టాన్ని చేశారు?

ఎ) 10వ బి) 11వ సి) 12వ డి) 13వ

**21.** ప్రాదేశిక జలాలపై అధికారం కేంద్ర ప్రభుత్వానికే ఉందని, ఈ విషయంపై చట్టం చేసే అధికారం కూడా పార్లమెంటుదేనని స్పష్టం చేసిన రాజ్యాంగ సవరణ చట్టం?

ఎ) 40వ బి) 42వ సి) 43వ డి) 41వ

**22.** 42వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం 1971 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ, రాష్ట్ర విధానసభల సభ్యుల సంఖ్యను నిర్ణయించారు. ఇదే విధానాన్ని ఏ సంవత్సరం వరకూ కొనసాగించాలని 84వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా నిర్ణయించారు?

ఎ) 2001 బి) 2021 సి) 2026 డి) 2031

**23.** లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల పదవీ కాలపరిమితిని 5 నుంచి 6 సంవత్సరాలకు పెంచిన రాజ్యాంగ సవరణ చట్టం?

ఎ) 44వ బి) 42వ సి) 43వ డి) 41వ

**24.** ప్రాథమిక హక్కుల్లో అంతర్భాగమైన 19వ నిబంధన కింది ఏ సందర్భంలో మాత్రమే రద్దు అవుతుంది?

ఎ) యుద్ధం, విదేశీ దురాక్రమణ కారణంగా జాతీయ అత్యవసర పరిస్థితిని విధించినప్పుడు

బి) ఆర్థిక అత్యవసర పరిస్థితిని విధించినప్పుడు

సి) సాయుధ తిరుగుబాటు కారణంగా జాతీయ అత్యవసర పరిస్థితిని విధించినప్పుడు

డి) రాజ్యాంగ అత్యవసర పరిస్థితిని విధించినప్పుడు

**25.** భారత్, బంగ్లాదేశ్ భూ సరిహద్దు ఒప్పందం ప్రకారం భారతదేశానికి 51 భూభాగాలు (ఎన్‌క్లేవ్స్), బంగ్లాదేశ్‌కు 111 భూభాగాలు స్వాధీనమయ్యాయి. ఈ ప్రక్రియకు సంబంధించి ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా 1వ షెడ్యూల్‌లో మార్పులు చేశారు?

ఎ) 101వ బి) 99వ సి) 100వ డి) 98వ

**26.** భారత్ – బంగ్లాదేశ్ మధ్య భూసరిహద్దు ఒప్పందం 2015, జులై 31 అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చింది. దీని ఫలితంగా భారతదేశ వైశాల్యం....

ఎ) పెరిగింది | బి) తగ్గింది

సి) ఎలాంటి మార్పులేదు | డి) ఏదీ చెప్పలేం

**27.** 98వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఒకప్పుడు హైదరాబాద్ నిజాం పరిపాలనలో ఉండి, తర్వాత కర్ణాటక రాష్ట్రంలో విలీనమైన ప్రాంతంలోని 6 జిల్లాలకు ప్రత్యేక అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేసి, గవర్నర్‌కు ప్రత్యేక అధికారాలు, బాధ్యతలను కల్పించిన నిబంధన ఏది?

ఎ) 371E బి) 371F సి) 371I డి) 371J

**28.** కిందివాటిని జతపరచండి.

i) 83వ రాజ్యాంగ సవరణ చట్టం — A) ఒడియా

ii) 88వ రాజ్యాంగ సవరణ చట్టం — B) సర్వీస్ టాక్స్

iii) 91వ రాజ్యాంగ సవరణ చట్టం — C) ఏపీలోని పంచాయతీల్లో ఎస్సీ రిజర్వేషన్స్

iv) 96వ రాజ్యాంగ సవరణ చట్టం — D) మంత్రిమండలి సభ్యుల సంఖ్య చట్టసభ మొత్తం సభ్యుల సంఖ్యలో 15% కు మించకూడదు

ఎ) i-D, ii-A, iii-B, iv-C  బి) i-D, ii-B, iii-A, iv-C

సి) i-D, ii-C, iii-B, iv-A  డి) i-C, ii-B, iii-D, iv-A

**29.** భారతదేశంలో వయోజన ఓటు హక్కును పొందడానికి అర్హత వయసును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించిన రాజ్యాంగ సవరణ చట్టం ఏది?

ఎ) 61వ రాజ్యాంగ సవరణ చట్టం, 1988  బి) 57వ రాజ్యాంగ సవరణ చట్టం, 1987

సి) 75వ రాజ్యాంగ సవరణ చట్టం, 1993  డి) 54వ రాజ్యాంగ సవరణ చట్టం, 1986

**30.** రాజ్యాంగంలోని 105(3), 194(3) ల్లో ఉన్న 'హౌస్ ఆఫ్ కామన్స్' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా తొలగించారు?

ఎ) 42వ  బి) 43వ  సి) 44వ  డి) 45వ

**31.** కిందివాటిలో 44వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చని అంశం ఏది?

ఎ) జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రత్యేక మెజారిటీతో పార్లమెంటు నెలలోపు ఆమోదించాలి.

బి) పార్లమెంటు రాష్ట్ర శాసనసభల కాలపరిమితిని 6 నుంచి 5 సంవత్సరాలకు తగ్గించారు.

సి) కేబినెట్ లిఖితపూర్వక సలహాపై మాత్రమే రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించాల్సి ఉంటుంది.

డి) సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయ సమీక్షాధికారాన్ని పునరుద్ధరించారు.

**32.** ప్రాథమిక హక్కులపై ఆదేశ సూత్రాలకు ఆధిక్యత కల్పించడానికి చేసిన రాజ్యాంగ సవరణ చట్టమేది?

ఎ) 24వ  బి) 42వ  సి) 41వ  డి) ఎ, బి సరైనవి

**33.** క్యారీ ఫార్వర్డ్ (Carry forward) సూత్రాన్ని అమలు చేయడానికి (రిజర్వేషన్ల విషయంలో) ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ చట్టం ఏది?

ఎ) 88వ  బి) 85వ  సి) 86వ  డి) 91వ

**34.** కిందివాటిలో భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటానికి అనేక సందర్భాల్లో న్యాయస్థానాలపై అత్యంత ప్రభావం చూపిన కేసు ఏది?

ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ కేసు (1967)  బి) బేలా బెనర్జీ Vs పశ్చిమ్ బంగ కేసు (1954)

సి) కేశవానంద భారతి Vs కేరళ కేసు (1973)  డి) ఎ.కె. గోపాలన్ Vs మద్రాసు రాష్ట్రం కేసు (1950)

## జవాబులు

1-బి; 2-బి; 3-సి; 4-సి; 5-సి; 6-ఎ; 7-బి; 8-బి; 9-డి; 10-డి; 11-ఎ; 12-బి; 13-బి; 14-డి; 15-బి; 16-బి; 17-ఎ; 18-డి; 19-డి; 20-సి; 21-ఎ; 22-సి; 23-బి; 24-ఎ; 25-సి; 26-బి; 27-డి; 28-డి; 29-ఎ; 30-సి; 31-డి; 33-బి; 34-సి.

రచయిత: డాక్టర్ ఎం. భాస్కర రాజు